# పోక చెక్క

## – దూరి వెంకటరావు

**అర్ధాంతరంగా ఆఫీసు నుండి వచ్చిన భర్తను చూసి విస్తుపోయింది మానస. టిఫినుబాక్సు బల్లమీద పడేసి గదిలోకెళ్ళాడు శంకరం. బాక్సు తెరిచి చూసింది. టిఫిను ముట్టుకున్నట్లులేదు. పెట్టిన పలహారం పెట్టినట్లే వుండటంతో చివుక్కుమందామె మనసు.**

శంకరం బ్యాగులో బట్టలు వేసుకోవడం చూసి 'క్యాంపా' అని అడిగింది. ఔనన్నట్లు తల ఊపాడు శంకరం.

"ఇప్పుడే వెళ్ళాలా?"

"అమ్మ పోయిందట. ప్రేమ సమాజం వాళ్ళు టెలిగ్రాం ఇచ్చారు".

మాట్లాడలేదు మానస.

తన మాటలకామె ఏమాత్రం స్పందించకపోవడంతో నొచ్చుకున్నాడు శంకరం. అమ్మ తనకేనా అమ్మ?...ఆమెకేం కాదా?...మెట్టినింట్లో అడుగుపెట్టిన మగువకు అత్తయ్యే మాతృమూర్తి అంటారు. మరి ఆ భావన ఈమెలో ఈషణ్మాత్రం కానరాదేం? అల్లల్లాడిపోయిందతడి హృదయం. బ్యాగు పుచ్చుకుని గుమ్మం దాటాడు. ఎక్కవలసిన ట్రైను ప్లాట్‌ఫారం మీద వుంది. టిక్కట్లు తీసుకుని ట్రైన్లో కాలుమోపాడు. భారంగా కదిలింది బండి. కిక్కిర్సిన జనంతో నెమ్మదిగా బయలుదేరిన రైలు వేగం పుంజుకోడానికి ఎంతో సేపు పట్టలేదు. తరలిపోతున్న తరుల్ని, గిరుల్ని గమనిస్తూ గేటువద్ద నిలబడ్డాడు శంకరం. అంతకంటే వేగంగా అతడి మస్తిష్కంలో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

* * * * * *

రాజేశ్వరమ్మ భర్త రాజారావు ప్రభుత్వోద్యోగి. ఆయనకు ఇద్దరు కూతుళ్ళు. ఆ తర్వాత పుట్టేడు శంకరం. ఇంకో పదేళ్ళు సర్వీసుండగానే కాలం చేసాడు రాజారావు. బాల్యంలోనే శంకరానికి తండ్రి ప్రేమ కరువవడంతో తల్లే సర్వస్వమైంది.

రాజేశ్వరమ్మ పెన్షన్ డబ్బులతో సంసారాన్ని సాకుతూ ఇంటిమీద అప్పతెచ్చి ఆడపిల్లల పెళ్లిళ్ళు చేసింది.

బి.ఎస్.సి. పాసవుతూనే ఓ మందుల కంపెనీలో మెడికల్ రిప్రజెంటేటివ్‌గా చేరాడు శంకరం. కొడుకును విడిచిపెట్టి వుండలేక తనూ హైదరాబాద్ బయలుదేరింది. ఇప్పుడామెకు శంకరం తప్ప తోడెవ్వరూ లేరు. కొడుకు అర్జనపరుడవడంతో ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కాయి. శంకరానికి తల్లి అంటే ప్రాణం. బిడ్డకు తనమీద ప్రేమ ఎప్పటికీ అలాగే స్థిరంగా వుండాలని కోరుకునేది రాజేశ్వరమ్మ. పెళ్లి అయితే బిడ్డ తననెక్కడ అలక్ష్యం చేస్తాడోనన్న వ్యధ కూడా ఆమెనో మూల పీడించకపోలేదు. అలా అని వాడికి పెళ్లి చేయకుండా వుండను లేదు. చదువు సంధ్యలు అంతగాలేని అమ్మాయి అయితే తన చెప్పుచేతలలో వుంటుందనుకుంది. శంకరం తల్లి వాక్కును వేదవాక్కుగా భావించే తనయుడవడం వల్ల ఆ విషయంలో ఆమెకు ప్రతిఘటన ఎదురవలేదు.

"బంగారు బొమ్మలాంటి కోడల్ని తెచ్చుకున్నావు. బుగ్గలు చిదిమి దీపం పెట్టుకోవచ్చు" మెచ్చుకున్నారు గృహప్రవేశానికికొచ్చిన గృహిణులు.

వాళ్ళ పొగడ్తలకు ఉబ్బిపోయాడు శంకరం. పైగా తల్లి ఏరికోరి తెచ్చుకున్న పిల్ల అవడం వల్ల వారిమధ్య కలతలకు తావుండదని తలచాడు.

పెళ్ళైన తొలి దినాలు.

ఫస్టు షో కెళదామని చెప్పి ఆఫీసుకెళ్ళాడు శంకరం. సాయంత్రం అయిదవకుండానే సింగారించుకుని కూర్చుంది మానస.

"ముగ్గురికి మూడు టిక్కెట్లు పట్టుకొచ్చాను. త్వరగా తెములు. సినిమాకెళదాం" తల్లిని తొందరపెట్టాడు శంకరం ఆఫీసు నుండి వస్తూనే.

మానస ఉత్సాహం నీరుకారిపోయింది. పానకంలో పుడకలా కొత్త దంపతుల మధ్య ఈవిడెందుకో? పెళ్ళాం రాగానే తల్లిని మరచిపోయాడనుకుంటుందేమోనని మాటవరసకు పిలిచి వుండొచ్చు. అంతమాత్రానికి తగుదునమ్మా అంటూ బయలుదేరాలా? ఆ మాటే హాల్లో ప్రక్కన కూర్చున్నప్పుడు భర్త చెవి కొరికింది. శంకరం నవ్వి ఊరుకున్నాడు. వళ్ళు మండింది మానసకి. ఆరోజే కాదు ఏరోజూ శంకరం భార్యని ఒంటరిగా ఎక్కడికి తీసుకెళ్ళిన పాపాన పోలేదు. మగాడితో కలిసి స్వేచ్ఛగా తిరుగుదామన్న కోరిక ఆమెలో కోరికగానే మిగిలిపోయింది. అంతవరకు ఎందుకు? పండక్కి చీరలు ఎంపిక చెయ్యడానికి కూడా ఆమె వుండాలా? "అమ్మను కాదని అర్థాంగిని తీసుకెళితే ఏం బావుంటుంది చెప్పు" అంటాడు ఏమన్నా అంటే. ఆతడికి మాతృమూర్తి పట్ల గౌరవం వుండొచ్చు. అంతకుమించి ప్రేమ వుండొచ్చు. అంతమాత్రాన ఆలిని అలక్ష్యం చేయడం తగునా? పోని, ఆవిడ మనోభావాలకు అనుకూలంగా మసలుకున్నందుకు తనకి దక్కిన మర్యాదేమిటి? అక్షింతలు తప్ప. అమ్మను అర్థాంగిని వదిలి ఓమారు తనే స్వయంగా బట్టలు కొనుక్కొస్తే ఏమైంది? "విలువైన వలువలు ఇల్లాలికి, నాసిరకం చీరలు తల్లికి బావుందిరా పెళ్ళాం అంటే బెల్లం, తల్లి అంటే అల్లం అన్న నానుడిని నిజం చేసావు" అంటూ రాద్ధాంతం చేయలేదూ? మనసులు కలత పడటంతో ఆ పండక్కి ఎవరు కొత్త బట్టలు కట్టుకున్నారు? పిండి వంటలు తిని సరదాగా గడపవలసిన పబ్బం పస్తులతో తెల్లవారలేదూ?

అమ్మ మాటను కాదనలేక కట్టుకున్న దాని మనను బాధపెట్టలేక అడకత్తెరలో పోకచెక్క అయ్యాడు శంకరం. అత్తయ్యగా కోడల్ని ఆరళ్ళు పెట్టాలన్న మనస్తత్వం తనది కాకపోయినా అడుగడుగునా మందలించకపోతే కొడుకెక్కడ తనకు దూరమైపోతాడోనన్నది రాజేశ్వరమ్మ బాధ.

మానస పిల్లల తల్లి అయింది. అయితే మాత్రం ఆమెకేమైనా ప్రత్యేకత వుంటేనా? పెత్తనమంతా అత్తయ్యదే. నిర్ణయాలన్నీ ఆవిడవే. ఆడబడుచుల రాకపోకలు వాళ్ళ పెట్టుపోతలు అన్నీ ఆవిడ ఇష్ట ప్రకారం జరగవలసిందే. మానసకు ఆ ఇంట్లో ఆర్థిక స్వాతంత్ర్యమే కాదు భావ ప్రకటనకు కూడా స్వేచ్ఛ లేదు. కలతచెంది పెదిమ విప్పితే చాలు కొడుకుతో చాడీలు. అందుకు ఆడబడుచుల ఆజ్యం. తల్లిని తోబుట్టువుల్ని ఏమీ అనలేక శంకరం భార్యమీద విరుచుకుపడేవాడు.

కూతుళ్ళు వచ్చి ఎన్నాళ్ళైనా వుండొచ్చు. కాని కోడలి తరఫున కాకైనా తన ఇంట్లో వాలకూడదు. రాజేశ్వరమ్మ నైజం తెలియక పొరపాటున ఎవరైనా ఆవిడ గడపలో అడుగుపెట్టారో జన్మలో మరచిపోలేని పరాభవాన్ని చవిచూస్తారు.

ఇక కడుపు చించుకుని పుట్టిన బిడ్డలు కూడా 'నానమ్మా' అంటూ ఆవిడ చెంతనే చేరతారు తప్ప 'అమ్మా' అంటూ తన దగ్గరకు రారు. వాళ్ళను ఆవిధంగా తయారుచేసింది అత్తయ్యేనని మానసకు తెలుసు. అందుకే బాధనంతటిని మౌనంగా



భరించడం నేర్చుకుంది. రామరాను ఎదుగుతున్న పిల్లలకు ఆవిడ మనస్తత్వం అర్థమయిందో ఏమో ఆ ఇంట్లో అమ్మకున్న స్థానాన్ని అర్థం చేసుకున్నారు. క్రమేపి తల్లికి చేరువయ్యారు.

నాకెవరితో ప్రమేయం లేదంటూ గిరగిరా తిరుగుతోంది కాలచక్రం.

జవసత్తువలు సన్నగిల్లడంతో రాజేశ్వరమ్మ మునుపటిలా ఏ పని చేయలేకపోతోంది. తప్పనిసరై కోడలికి వంటింటి తాళంచెవి అప్పజెప్పింది. తరచు తల్లి అస్వస్థతకు గురికావడంతో శంకరానికి డాక్టర్ బిల్లులెక్కువయ్యాయి. మందుల కోసం డబ్బు మంచినీళ్ళలా ఖర్చు చేస్తున్నాడు. అయినా తల్లి ఏమైపోతుందోనన్న బెంగ అతడిని అనుక్షణం పీడిస్తోంది.

మంచం దిగలేని స్థితిలో వుండి కోడలిచేత శుశ్రూషలు చేయించుకుంటున్నా రాజేశ్వరమ్మలో అహం తగ్గలేదు. సేవలందిస్తున్న కోడలిమీద సానుభూతి పరచటం అటుంచి అడుగడుగునా కసరుకోవడం మొదలుపెట్టింది. దాంతో గదిలో బంధించిన మార్జాలమైంది మానస.

"పెద్ద చిన్న అని లేకుండా ఏమిటా వాగుడు" అంటూ శంకరం భార్యని ఒకటి రెండుసార్లు మందలించాడు. అయితే ప్రొద్దున్న లేచిందగ్గరనుండి రాత్రి పడుకునేంతవరకు తల్లికి మానస అవసరం తప్పదని తెలిసిన తర్వాత మరి మాట్లాడలేకపోయాడు. వీలైనంతవరకు తనూ పనిలో భార్యకు సహకరించసాగాడు. "పెళ్ళాం చేతుల్లో కీలుబొమ్మ అయిపోయావేమిట్రా" అంటూ తల్లి వాపోతున్నా ఇదివరకులా పట్టించుకోవడం మానేసాడు. వంటికి కారం వూసుకున్నట్లైంది రాజేశ్వరమ్మకి. అయితే మాత్రం తనిప్పుడు అశక్తురాలు.

ఇలా వుండగా ఓరోజు తల్లి గదిలోంచి దుర్వాసన రావడం గమనించి లోపలకెళ్ళాడు శంకరం.

మలమూత్రాల్ని మంచంమీదే చేసేసుకుని దొర్లుతోంది రాజేశ్వరమ్మ. ఆ దృశ్యం శంకరం మనసుని కలచివేసింది.

తల్లినాస్థితిలో వదిలేసి తనకేం పట్టనట్లుగా తిరుగుతున్న భార్యమీద పీకలవరకు కోపం వచ్చింది. అంతలోనే ముందురోజు మానస రోషంతో పలికిన పలుకులు గుర్తుకొచ్చాయి. "కోడల్ని కన్నకూతురిలా చూసుకోగలిగినవాడు ఏ కోడలైనా అత్తని అమ్మ కంటె మిన్నగా చూసుకుంటుంది. ఇన్నాళ్ళూ మీ అమ్మా నాన్న పురుగులా చూసింది. అడుగడుగునా కోరికలకు తెరవేస్తూ నన్నో జడపదార్థంగా మార్చింది. అయినా భరించాను. ఇప్పుడు కాటికి కాళ్ళు చూచి లేవలేని స్థితిలో వున్నా ఆమెకు అహంకారం తగ్గలేదు. సమయానికి సేవలు అందించడంలేదని నామీద రుసరుసలాడుతోంది. అయినా ఆమెకు సపర్యలు చేస్తున్నానంటే అందుకు కారణం నేను మీకు భార్యనైనందుకు, ఆవిడ మీకు కన్నతల్లి అయినందుకని గుర్తుంచుకోండి".

క్షణం క్రితం అతడిలో పొంగిపొరలిన ఆవేశం చప్పున చల్లారిపోయింది. మౌనంగా తల్లిదగ్గరకెళ్ళాడు. స్వయంగా ఆమె చీరమార్చి, పాడైపోయిన బట్టల్ని తడిపి ఆరేసాడు.

శంకరం తల్లికి చేస్తున్న సేవల్ని గమనించికూడ చూడనట్లు ఊరుకుంది.

"అమ్మా చచ్చిపోమ్మా. బతికుండి నరకం అనుభవించే కంటే నువ్వు చచ్చిపోవడమే మంచిది. ఇహ నేను ఇంట్లో ఉన్నాను కాబట్టి సరిపోయింది. నిత్యం నిన్ను కనిపెట్టుకు చూడటానికి నాకెలా అవుతుంది? అత్తయ్యనన్న అహంకారంతో మానసను దూరం చేసుకున్నావ్. మాటలతో ఆమె మనసును గాయపరచావు. విరిగిపోయిన ఆమె ఎదను ఎలానూ మార్చలేవు. కనీసం అతికేందుకైనా ప్రయత్నించావుకాదు. నన్నేం చేయమంటావ్? నేను అశక్తుణ్ణి. అసమర్థుణ్ణి. లోకంలో ఏ తనయుడు కోరని కోరిక కోరుతున్నాను. నీమీద వున్న ప్రేమకొద్దీ నిన్ను చచ్చిపోమంటున్నానమ్మా".

శంకరం మనసులోని మాటలు అతడి ప్రమేయం లేకుండానే గాలిలో దూసుకెళ్ళాయి.

ఉన్నట్లుండి అతడి భుజంమీద ఎవరిదో చేయి పడింది. ఆ కరస్పర్శకు ఒళ్ళు జలదరించినట్లైంది. వెనుదిరిగి చూసాడు శంకరం.

శేషారావు....

"నువ్వా శేషూ, ఎవరో అనుకున్నాను. ఎప్పుడొచ్చావ్?" పెదవులపై చిరునవ్వు పులుముకుంటూ



## కంగుతిన్న అనిల్‌శర్మ

బుద్ధిగా తనపని తాను చేసుకుపోయే మనీషా కోయిరాలా ఈ మధ్య ముంబయ్‌లో 'మహారాజా' సినిమా 'రషెస్' చూశాక ఆ సినిమా డైరెక్టర్ అనిల్ శర్మను కొట్టినంత పని చేసిందట! ఇంతకీ కారణం ఏమై వుంటుందని ఊహిస్తున్నారు? ఉండండి చెప్తా! ఆ సినిమాలో హీరో గోవిందా, హీరోయిన్ మనీషాని నూతిలో నుంచి రక్షించే సీన్‌ని అన్ని కోణాల్లోంచి చిత్రించిన అనిల్ శర్మ అమ్మాయిగారి ఎత్తువల్లాలన్నీ చూపించేశాట్ట! అన్నీ ఈయనే చూపించేస్తే, ఇక తర్వాత వాళ్ళకి ఏం మిగలదనేమో! అవన్నీ ఎడిట్ చేస్తేగాని డబ్బింగ్ పూర్తి చేయననే కండిషన్ పెట్టే సరికి అదంతా కట్ చేయక తప్పలేదట! పాపం ప్రేక్షకులు ఎంత మంచి ఛాన్స్ మిస్సయ్యారో కదా!

మిత్రుణ్ణి పలకరించాడు శంకరం.

"నేను ఎప్పుడొస్తే ఏంగాని నీ మనసులో గూడుకట్టుకున్న బాధను వినగలిగాను. నీ కోరికను ఎవరూ హర్షించరు. అమ్మను చూసుకోడానికి ఇంట్లో అవనప్పుడు ఏ నర్సింగ్ హోమ్‌లోనో జాయిన్ చెయ్యి. అంతే తప్ప జన్మనిచ్చిన తల్లిని చచ్చిపోమనడం న్యాయంకాదు" అన్నాడు శేషారావు.

"లేదు శేషూ, ఎక్కడా ఆమెకు సుఖం వుండదు. అయినవాళ్ళే ఆమెను పట్టించుకోనప్పుడు పైవాళ్ళకేంకావాలి? విదేశాల్లో మాదిరి ఇక్కడ కూడా ఓల్డేజి హోమ్స్ లాంటివి వుంటే ఎంతో బావుండేది. అలాంటి నదుపాయాలు లేకపోవడం ఇక్కడ మన వృద్ధులు చేసుకున్న పాపం".

"ఆ మాటంటే నేను ఒప్పుకోను. వృద్ధుల సంక్షేమం కోసం ఈనాడు మనదేశంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పాటుపడుతున్నాయి. నా మాట విని ఆవిణ్ణి విజయనగరం తీసుకెళ్ళి ప్రేమ సమాజంలో చేర్పించు. అక్కడ వాళ్ళు ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటారు".

మిత్రుడి సలహా ఆమోదయోగ్యంగా తోచింది శంకరానికి. మరో ఆలోచనకు తావివ్వకుండా తల్లిని తీసుకుని విజయనగరం బయలుదేరాడు.

* * * * * *

ప్రేమ సమాజం ఆవరణలో అడుగుపెట్టాడు శంకరం.

ఓ ఆయా ముసలావిడ చేయిపట్టుకుని జాగ్రత్తగా బాత్‌రూమువైపు నడిపిస్తోంది. మరో డాక్టరు మంచి మాటలు చెబుతు ఓ వృద్ధుడిచేత మందు త్రాగిస్తున్నాడు.

శంకరం కళ్ళు చెమ్మగిల్లాయ్.

అడక్కుండా సేవలందిస్తున్న వీళ్ళంతా ఆ వృద్ధులకు ఏమౌతారు? ఏ బంధం వాళ్ళచేత ఆ పని చేయిస్తోంది? డబ్బా?...ఊహుం అంటోంది అంతరాత్మ. కేవలం పైకం కోసమే అయితే వాళ్ళంతా శ్రద్ధ కనపరచలేరు. వారిలో సేవాదృక్పథం వుంది. అంతకుమించిన త్యాగభావన వుంది.

చమర్చిన కళ్ళను కర్చీఫ్‌తో వత్తుకుంటూ కార్యదర్శి గదిలోకెళ్ళాడు శంకరం.

దళసరి కళ్ళద్దాలలోంచి ఎవరన్నట్లు చూసాడు సత్యారావు.

"నేను రాజేశ్వరమ్మగారబ్బాయి శంకరాన్ని. మీ టెలిగ్రాం అందుకుని..."

"సారి మిష్టర్ శంకరం. మీరు వస్తారనుకోలేదు. అందుకే ఇవాళ ఉదయమే ఆవిడకు అంత్యక్రియలు జరిపించాం" నొచ్చుకుంటున్నట్లుగా అన్నాడు సత్యారావు.

"మీ తొందరపాటు చర్య వల్ల నా కన్నతల్లి కడసారి చూపుకు నోచుకోలేకపోయాను" నిష్ఠూరంగా పలికాడు శంకరం.

"తల్లిమీద మీకంత ప్రేమే వుంటే అనుకున్నట్లు డబ్బు పంపేవారే. మీరు డబ్బు పంపనంతమాత్రాన ఆమెను గాలికి విడిచిపెట్టలేంకదా. అందుకే కడదాకా కంటికి రెప్పలా కాపాడుకొచ్చాం. అన్నీ ఉండి అమ్మకు అన్నంపెట్టడానికి మనస్కరించని మీకు ఆవిణ్ణి చూసే అర్హతలేదు" కటువుగా ఉన్నాయి సత్యారావు మాటలు.

"ఏమిటండి మీరంటున్నది? నేను మీకు డబ్బు పంపలేదా?" ఆశ్చర్యంతో పాటు ఆగ్రహాన్ని వెలిబుచ్చాడు శంకరం.

"అంటే మేము మీకెలా కనిపిస్తున్నాం" తీక్షణంగా చూసాడు సత్యారావు.

"సారి. ఇంకేం మాట్లాడాలో తోచక బయటపడ్డాడు శంకరం. పట్టు విదిలిస్తే రేగిన తేనెటీగల్లా ఆలోచనలు అతడిని ముసురుకుంటున్నాయి. నెలనెలా తను డ్రాఫ్ట్ తీసి పంపమని ఇచ్చిన డబ్బు ఏమైంది? మానస అంత నీచానికి దిగజారుతుందా?"

ఆ ముక్కే ఇంటికి రాగానేమండిపడుతూ అడిగాడు.

"ఆమె మీకు కన్నతల్లైతే నాకు మాతృసమానురాలు. నేనంత పాపానికి ఒడిగడతానని మీరెలా అనుకుంటున్నారు? నా అవసరం ఆమెకు అర్థమవ్వాలనే ఉద్దేశంతోనే నేనలా ప్రవర్తించాను. అంతలోనే మీరు ఆవిడకు సేవలు చేసి నేను వద్దంటున్నా వినకుండా ప్రేమ సమాజంలో చేర్పించారు" ఆవేదన నిండిన స్వరంతో అంది మానస.

"అది సరే, ఆమెకు పంపమని ప్రతినెల నేను నీకిచ్చిన సొమ్ము ఏమైంది? రెక్కలొచ్చి ఎగిరిపోయిందా?"

"క్షమించండి బావగారు ఆ పాపం నాది. ఇందులో అక్కయ్య తప్పేంలేదు. డ్రాఫ్ట్‌తీసి పంపమని నా చేతికిచ్చిన డబ్బును నా అవసరాలకు వాడుకున్నాను" అన్నాడు అవినాష్.

తమ్ముడి మాటలకు కోడెత్రాచులా లేచింది మానస.

"పాపాత్ముడా, ఇది నీపనా? ఉద్యోగం సద్యోగం లేదుకదా అని జాలిపడి నిన్ను చేరదీస్తే ఇంత ఘాతుకానికి పాల్పడతావా? నువ్విక్కడ ఇంకో క్షణం కూడా వుండటానికి వీల్లేదు. తక్షణం పైకినడు. నీ మొహం నాకింకెప్పుడూ చూపించకు" అంటూ గర్జించిందామె కంఠం.

జరిగిందేమిటో తెలుసుకోకుండా భార్యను అనుమానించి అవమానించినందుకు లోలోన బాధపడ్డాడు శంకరం.

వెంటనే "నన్ను క్షమించలేవా?" అన్నట్లు ఆమె కళ్ళల్లోకి దీనంగా చూసాడు.

"మనలో మనకి క్షమాపణలేమిటండి" అంటున్నాయి ఆమె అమాయక నయనాలు. ◆

## కరిష్మా ఖ్యాతి



ఆర్.కె.ఫిలింస్ బ్యానర్‌పై రణధీర్ కపూర్ నిర్మించే చిత్రంలో హీరోయిన్‌గా కరిష్మాకపూర్ ఎంపికవ్వడం సంచలన వార్త అయి కూర్చుంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైతే ఆర్.కె. ఫిలింస్‌లో తొలిసారి నటించిన కపూర్ కుటుంబీంకురాలుగా కరిష్మాకే ఖ్యాతి దక్కుతుంది.